అక్షర విజేత
Email: vijethatelugudaily@gmail.com
రిపోర్టర్స్ కావలెను
బి. అనిల్‌కుమార్, ఎడిటర్
77028 66885

తెలుగు జాతీయ దినపత్రిక
అక్షర విజేత
నిజం నిర్భయం నిష్పక్షం
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక

B. ANIL KUMAR
CHAIRMAN & CHIEF EDITER
7702866885
9059324231
అక్షర విజేత
తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక
DAIWIK PUBLICATIONS & BROADCASTING PVT. LTD.
www.aksharavijetha.com., epaper.aksharavijetha.com
email : vijethatelugudaily@gmail.com
కావలెను
విజేత ఛానల్‌లో పని చేయుటకు రెండు తెలుగు రాష్ట్రాల నుండి విలేకరులు, యాంకర్లు, న్యూస్ ఎడిటర్లు, కంటెంట్ రైటర్స్, కెమెరా మెన్, మరియు స్టూడియోలో పనిచేయుటకు స్త్రీ & పురుష సిబ్బంది కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఉంటుంది.
సంప్రదించుటకు: 7702866885, 9059324231

ఆంధ్రప్రదేశ్ సంపుటి:05 సంచిక :109 ఎడిటర్ : బి. అనిల్ కుమార్ పేజీలు : 10, వెల. 6రూ/ శుక్రవారం13 ఫిబ్రవరి 2026

# ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

## అసెంబ్లీలో మంత్రి నారా లోకేశ్

-రాష్ట్రంలోని ట్రిపుల్ ఐటీల్లో శాశ్వత సౌకర్యాలు కల్పిస్తామన్న మంత్రి లోకేశ్

-కేంద్ర ప్రభుత్వ 'సాస్కీ' పథకం ద్వారా నిధుల సమీకరణకు ప్రయత్నాలు

-నాలుగు క్యాంపస్‌ల శాశ్వత భవనాలకు అవసరమైన నిధుల వివరాలు వెల్లడి

-పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటుపై సీఎంతో చర్చిస్తామని హామీ

-విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తిచేసేలా చర్యలు తీసుకుంటామని వెల్లడి

4



రాష్ట్రంలోని నాలుగు ట్రిపుల్ ఐటీ (ఆర్జీయూకేటీ) క్యాంపస్‌లలో పూర్తిస్థాయి, శాశ్వత మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర విద్య, ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. శాసనసభలో దీనిపై మాట్లాడిన ఆయన, ఈ క్యాంపస్‌ల అభివృద్ధికి అవసరమైన నిధుల సమీకరణ కోసం ప్రత్యేకంగా కృషి చేస్తున్నామని తెలిపారు.

నిధుల కోసం ఇప్పటికే ఆర్థిక శాఖ మంత్రితో చర్చలు జరిపామని లోకేశ్ వెల్లడించారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా తీసుకొచ్చిన 'సాస్కీ' పథకం ద్వారా నిధులు రాబట్టేందుకు ప్రయత్నిస్తున్నామని చెప్పారు. ఇందుకోసం డీటెయిల్డ్ ప్రాజెక్ట్ రిపోర్టులు (డీపీఆర్‌లు) సిద్ధం చేస్తున్నామని, తద్వారా కేంద్రం నుంచి వీలైనంత ఎక్కువ నిధులు సాధించాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వివరించారు

# పార్టీ లైన్ దాటితే చూస్తూ ఊరుకోబోం..

## కొలికపూడికి పల్లా వార్నింగ్

-తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి వ్యవహారశైలిపై విమర్శలు

-అసెంబ్లీ లాబీలో కొలికపూడితో మాట్లాడిన పల్లా శ్రీనివాస్

-పార్టీతోనే గుర్తింపు, వ్యక్తిగతంగా జీరో అని గుర్తించాలంటూ హితవు



తిరువూరు ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వ్యవహారశైలిపై ఇటీవల విమర్శలు వస్తుండడంతో టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాస్ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ రోజు అసెంబ్లీ లాబీలో కొలికపూడితో పల్లా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా పార్టీతోనే ఆయనకు గుర్తింపు వచ్చిందని, వ్యక్తిగతంగా ఆయన జీరో అనే విషయాన్ని గుర్తించాలంటూ పల్లా శ్రీనివాస్ హితవు పలికారు. అది గుర్తించి నడుచుకోవాలని సూచించారు. పార్టీ లైన్ దాటితే ఉపేక్షించబోమని టీడీపీ అధినేత చంద్రబాబు ఆదేశాలను కొలికపూడికి తెలియజేశారు. వాట్సప్ స్టేటస్ లతో ఎవరిపై పోరాటం చేస్తున్నారని పల్లా ఆయనను నిలదీశారు. మందలించినా కూడా పద్ధతి మార్చుకోకుంటే పార్టీ ఆయనను ఎమ్మెల్యేగా గుర్తించడం మానేస్తుందని స్పష్టం చేశారు. కాగా, అనుభవరాహిత్యం వల్లే పొరపాట్లు జరుగుతున్నాయని ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాస్ వివరణ ఇచ్చారు. సీనియర్లు తనకు మార్గనిర్దేశం చేయాలని ఆయన కోరారు.

# మండలిని శాసించాలని బొత్స ప్రయత్నించడం హాస్యాస్పదం -: మంత్రి అచ్చెన్నాయుడు

-వైసీపీ నేతలపై అచ్చెన్నాయుడు ఫైర్

-పరిశ్రమల ఏర్పాటుపై ద్వంద్వ వైఖరి అంటూ విమర్శలు

-భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని ప్రశ్న




వైసీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ శాసనమండలిని శాసించాలని చూడటం హాస్యాస్పదంగా ఉందని రాష్ట్ర మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు తీవ్రస్థాయిలో విమర్శించారు. గురువారం మండలిలో రాష్ట్ర అభివృద్ధిపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటుపై వైసీపీ ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత ఐదేళ్ల పాలనలో ఒక్క కంపెనీని కూడా తీసుకురాలేకపోయిన వైసీపీ నేతలు, ఇప్పుడు కూటమి ప్రభుత్వం పరిశ్రమలు తీసుకొస్తుంటే బురదజల్లడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. పరిశ్రమలకు భూములే ఇవ్వకపోతే కంపెనీలు ఎలా వస్తాయని అచ్చెన్నాయుడు ప్రశ్నించారు. మంత్రి నారా లోకేశ్ గణాంకాలతో సహా సమాధానం ఇస్తుంటే, వినే ఓపిక లేక వైసీపీ సభ్యులు సభలో గందరగోళం సృష్టిస్తున్నారని ఆయన ఆరోపించారు. మన దేశానికి వస్తున్న ప్రతి వంద రూపాయల పెట్టుబడిలో 26 రూపాయలు ఆంధ్రప్రదేశ్‌కే వస్తున్నాయని, ఇదే తమ కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమని అచ్చెన్నాయుడు తెలిపారు. వెనుకబడిన ఉత్తరాంధ్ర అభివృద్ధి చెందాలన్నా, రాష్ట్ర యువతకు ఉద్యోగాలు రావాలన్నా పరిశ్రమల స్థాపన అత్యవసరమని స్పష్టం చేశారు. కేవలం రాజకీయ లబ్ధి కోసం అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే, భవిష్యత్తులో ప్రజలే తగిన బుద్ధి చెబుతారని ఆయన వైసీపీ నేతలను హెచ్చరించారు.

# ఏపీలో సరికొత్త వైద్య సేవలు!

## అడవుల్లోని గిరిజన గ్రామాలకు 'సంజీవని' డ్రోన్లు..

సరైన రవాణా సదుపాయం లేని గ్రామాలకు ప్రాణదాతలుగా డ్రోన్లు

20 నిమిషాల్లోపే అత్యవసర మందుల సరఫరా

రెడ్ వింగ్ సంస్థతో కలిసి ఏపీ ప్రభుత్వం సరికొత్త సేవలు

గిరిజన ప్రాంతాల్లోని పేదలకు ఆధునిక వైద్య సేవలను చేరువ చేసే దిశగా సరికొత్త సాంకేతిక విప్లవానికి ఏపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 'సంజీవని' మెడికల్ డ్రోన్ల పైలట్ ప్రాజెక్టును అల్లూరి సీతారామరాజు జిల్లాలో విజయవంతంగా నిర్వహించారు. వాగులు, వంకలు, కొండలు, కోనలు దాటుకుని ఆసుపత్రులకు వెళ్లే గిరిజన గ్రామాల ప్రజలకు ఇప్పుడు ఈ డ్రోన్లు ప్రాణదాతలుగా మారాయి. అల్లూరి జిల్లాలోని 2,191 గిరిజన గ్రామాలకు సరైన రవాణా సదుపాయాలు లేకపోవడంతో... అత్యవసర పరిస్థితుల్లో రోగులను, గర్భిణులను డోలీల ద్వారా కిలోమీటర్ల దూరం మోసుకెళ్లడం జరుగుతోంది. ఈ ప్రయాణంలో జరిగే ఆలస్యం వల్ల ఎంతో మంది ప్రాణాలు కోల్పోతుండటం కూడా తెలిసిందే. ఈ నేపథ్యంలో బెంగళూరుకు చెందిన రెడ్ వింగ్ సంస్థతో కలిసి డ్రోన్ల సేవలను కూటమి ప్రభుత్వం ప్రారంభించింది. ఆసుపత్రులకు వెళ్లడానికి గంటల సమయం



పట్టే ప్రాంతాలకు కేవలం 15 నుంచి 20 నిమిషాల్లోనే అత్యవసర మందులను డ్రోన్లు అందజేస్తాయి. ఇవి సాధారణ డ్రోన్ల మాదిరి కాకుండా... శాటిలైట్ ట్రాకింగ్ తో ఆటోమేటెడ్ సాఫ్ట్ వేర్ తో పనిచేస్తాయి. 5 కేజీల బరువున్న మెడిసిన్స్, వ్యాక్సిన్స్, బ్లడ్ ప్యాకెట్స్, పాము కాటు మందులను చేరవేయడమే కాకుండా, అక్కడి రోగుల రక్త నమూనాలను పరీక్షల కోసం తిరిగి ఆసుపత్రికి తీసుకొస్తాయి. దీనివల్ల సకాలంలో వైద్యులు చికిత్స అందించడం సాధ్యమవుతుంది. పాడేరు డిగ్రీ కాలేజీని ప్రధాన హబ్ గా చేసుకుని ఈ డ్రోన్ ఆపరేషన్లను నిర్వహిస్తున్నారు.

# శాసనమండలి నుంచి వైసీపీ వాకౌట్

విశాఖలో ఐటీ కంపెనీలకు 99 పైసలకే భూములు కేటాయించడంపై ఏపీ శాసనమండలిలో వాడీవేడి చర్చ జరిగింది. రియలెస్టేట్ కంపెనీలకు స్థలాలు ఎలా ఇస్తారంటూ వైసీపీ ప్రశ్నించింది. దీనిపై మంత్రులు నారా లోకేశ్, అచ్చెన్నాయుడు వివరణ ఇచ్చారు. ఏపీకి కంపెనీలు రావడం వైసీపీకి నచ్చదని నారా లోకేశ్ విమర్శించారు. విశాఖలో ఎకో సిస్టమ్ తయారుచేయాలంటే పెద్ద కంపెనీలు రావాలని... అందుకే ఐదు కంపెనీలకు భూములు లీజుకిచ్చామని తెలిపారు. విశాఖలో 5 లక్షల ఐటీ ఉద్యోగాలను కల్పిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా బొత్స సత్యనారాయణ మాట్లాడుతూ... ఇతర రాష్ట్రాల్లో కోట్లు పెట్టి కంపెనీలు భూములు కొంటుంటే... విశాఖలో విలువైన భూములను అతి తక్కువ ధరకే అప్పగిస్తున్నారని విమర్శించారు. గీతం యూనివర్శిటీకి రూ. 5 వేల కోట్ల విలువైన భూములను ఎలా ఇస్తారని ప్రశ్నించారు. ఈ అంశంపై అధికార, విపక్షాల మధ్య వాగ్వాదం జరిగింది.



ప్రభుత్వం భూదోపిడీకి పాల్పడుతోందని బొత్స అన్నారు. గీతంకు భూముల కేటాయింపును నిరసిస్తూ సభ నుంచి వైసీపీ వాకౌట్ చేసింది. అనంతరం నారా లోకేశ్ మాట్లాడుతూ... వైసీపీకి వాకౌట్ చేయడం అలవాటుగా మారిందని ఎద్దేవా చేశారు. ఈ తలుపు నుంచి వచ్చి ఆ తలుపు నుంచి వెళ్లిపోవడం బొత్స సత్యనారాయణకు అలవాటేనని అన్నారు.



# తెలంగాణ పంచాయతీలకు శుభవార్త...

## కేంద్రం నుంచి రూ.387 కోట్లు విడుదల

వారం క్రితం తొలి విడతలో రూ.259.63 కోట్లు విడుదల

రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులు విడుదల

పెండింగ్‌లో ఉన్న మరో రూ.2,400 కోట్ల నిధులు

తెలంగాణలోని గ్రామ పంచాయతీలకు ఆర్థిక సంఘం రూ.387 కోట్ల నిధులు విడుదల చేసింది. వారం రోజుల క్రితం తొలి విడతగా రూ.259.36 కోట్లు విడుదల చేసింది. తాజాగా మరోసారి విడుదల చేయడంతో రెండు విడతల్లో కలిపి రూ.646.46 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసినట్టయింది. ఈ నిధులతో, గ్రామపంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న పనులకు, మౌలిక సదుపాయాల కల్పనకు ఊతం లభించనుంది. కేంద్రం నుంచి గ్రామ పంచాయతీలకు మరో రూ.2,400 కోట్ల నిధులు రావాల్సి ఉంది. గ్రామాల్లో అభివృద్ధి కుంటుపడకుండా ఉండటానికి పెండింగ్ నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మంత్రి సీతక్క కేంద్రానికి విజ్ఞప్తి చేశారు. ఈ క్రమంలో కేంద్రం నుంచి విడతలుగా నిధులు వస్తున్నాయి

# దేవరపల్లిలో దోమల రాజ్యం

## -ఫాగింగ్ లేక ప్రజల్లో ఆందోళన చర్యలు తీసుకోవాలని డిమాండ్

విజేత దేవరపల్లి;
దేవరపల్లి మండలంలో దోమల బెడద రోజురోజుకూ పెరుగుతూ ప్రజలను తీవ్రంగా ఇబ్బందులకు గురిచేస్తోంది. ముఖ్యంగా సాయంత్రం వేళల్లో దోమల ప్రబలంతో చిన్నారులు, వృద్ధులు నిద్రలేని రాత్రులు గడపాల్సిన పరిస్థితి నెలకొంది. దోమకాట్ల కారణంగా జ్వరాలు, చర్మవ్యాధులు వచ్చే ప్రమాదం ఉందని స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ సక్రమంగా నిర్వహించకపోవడం, డ్రెయిన్లను శుభ్రం చేయకపోవడం వల్ల చెత్త, నిల్వ నీటిలో దోమలు విస్తరిస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పారిశుద్ధ్య లోపమే దోమల విపరీత పెరుగుదలకు ప్రధాన కారణమని వారు పేర్కొంటున్నారు.
దోమలు అధికంగా పెరిగినప్పటికీ పంచాయతీ యంత్రాంగం ఫాగింగ్ కార్యక్రమాలు చేపట్టడంలో నిర్లక్ష్యం వహిస్తున్నదని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. పంచాయతీ వద్ద ఫాగింగ్ మిషన్లు ఉన్నప్పటికీ అవి సక్రమంగా పనిచేయడం లేదని గ్రామస్తులు చెబుతున్నారు. రికార్డుల్లో ఫాగింగ్ నిర్వహించినట్టు చూపిస్తున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో దాని ప్రభావం కనిపించడం లేదని అంటున్నారు. ఈ విషయంపై వార్డు మెంబర్ పత్సా రాంగోపాల్ మాట్లాడుతూ, దోమల నియంత్రణపై పంచాయతీ సిబ్బందికి ఎన్నిసార్లు తెలియజేసినా సరైన చర్యలు తీసుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే ఫాగింగ్ కార్యక్రమాలు ప్రారంభించి, చెత్త సేకరణను పకడ్బందీగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజారోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అధికారులు వెంటనే స్పందించి తగిన చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. లేదంటే అంటువ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని వారు హెచ్చరిస్తున్నారు.

## రామాంజనేయులు కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటాం -యంగ్ డైనమిక్ లీడర్ వైఎస్ఆర్సిపి నేత వై. ప్రదీప్ రెడ్డి

విజేత మంత్రాలయం:
మంత్రాలయంలోని వార్డు సభ్యులు రామాంజనేయులుకు ఎల్లప్పుడూ అండగా ఉంటామని వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి . అన్నారు. బుధవారం రాత్రి రామాంజనేయులు తండ్రి కర్రెప్ప మృతి చెందిన విషయం అందరికీ తెలిసిందే. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి. సూచన మేరకు వైఎస్సార్సీపీ నేత వై. ప్రదీప్ రెడ్డి . గురువారం రామాంజనేయులు ఇంటి వద్ద కు చేరుకుని కర్రెప్ప భౌతికకాయానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం రూ 15 వేలు తక్షణ సహాయం కింద నగదు ను అందజేశారు. వీరితో పాటు వైస్సార్సీపీ మండలాధ్యక్షులు జి. భీమారెడ్డి , వైఎస్సార్సీపీ మండల ఇన్ చార్జ్ సి. వి. విశ్వనాథ్ రెడ్డి , బూదూరు లక్ష్మి నారాయణ రెడ్డి, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య, మంత్రాలయం లీడర్స్ తదితరులు ఉన్నారు.



## కోటప్పకొండకు ముస్తాబు అవుతున్న గణపవరం గ్రామ ప్రభ





విజేత గణపవరం
చిలకలూరిపేట స్థానిక గణపవరం గ్రామంలో గత వారం రోజుల నుండి యువకులు చమటోర్చి కష్టపడి కోటప్పకొండకు ప్రభను సిద్ధం చేస్తున్నారు. గణపవరంలోని ప్రజల సహకారంతో పార్టీలకు అతీతంగా ప్రప్రధమముగా గ్రామ ప్రభను ఏర్పాటు చేస్తున్నారు .ఈ సందర్భంగా నాదెండ్ల లో కొలువై ఉన్నటువంటి విఘ్నేశ్వరుని యొక్క ఆశీర్వాదంతో పూజలు చేసి కోటప్పకొండకు ముస్తాబవుతున్నటువంటి గ్రామ ప్రభను అత్యంత భక్తిశ్రద్ధలతో భాజా భజంత్రీలతో డప్పుల వాయిద్యాలతో కోలాహలంగా శోభాయమానంగా విద్యుత్ కాంతులతో కళ్ళ మిరిమిట్లు కొలిపే విధంగా ఏర్పాటు చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో యువతీ యువకులు ఉత్సాహంగా పాల్గొని తమ వంతు బాధ్యతను చేయూతను అందిస్తున్నారు. గ్రామంలోని పెద్దల సహకారంతో అండదండలతో వారి సూచనల మేరకు మొట్టమొదటిసారిగా కోటప్పకొండకు విద్యుత్తు కాంతితో కూడిన ప్రభను ఏర్పాటు చేయటము గ్రామ ప్రజలందరూ కూడా ఆనందోత్సాహాలతో ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారు. ఈ సందర్భంగా గ్రామ ప్రభ నిర్వాహ కమిటీ గ్రామంలో ప్రజలందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేస్తున్నారు అలాగే కోటప్పకొండకు వెళ్లిన దగ్గర్నుంచి గ్రామానికి వచ్చే వరకు కూడా యువతీ యువకులు వారి యొక్క సహాయ సహకారం అందించవలసినదిగా మరి మరి కోరుతున్నారు

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

విజేత కొవ్వూరు;
తూర్పుగోదావరి జిల్లా కొవ్వూరు నియోజకవర్గం కొవ్వూరు మండలం లో
ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మట్టా సత్యనారాయణ భార్య శ్రీలక్ష్మి కి ఐ పంగిడి గ్రామానికి చెందిన చౌటుపల్లి శివ పదివేల రూపాయలు, ఉన్నత పాఠశాలలోని ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు 30 వేల రూపాయలు మొత్తం 40 వేల రూపాయలను గురువారం సాయంత్రం దేచర్ల గ్రామం లోని వారి ఇంటి వద్ద అందజేశారు. వీరి పిల్లలు ఐ పంగిడి ఉన్నత పాఠశాలలో మట్టా దైవ కృప తొమ్మిది, హేమశ్రీ ఏడవ తరగతి చదువుతున్నారు.



చదువు లో చురుకుగా తెలివితేటలూ కల్గిన వీరికి కుటుంబ పోషకుడైన తండ్రి రోడ్డు ప్రమాదంలో దుర్మరణం పాలవడంతో కుటుంబం వీధిని పడింది. ఇది పురస్కరించుకొని ఐ.పంగిడి గ్రామంలోని చౌటుపల్లి శివ పదివేల రూపాయలు, ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు విరాళాలు గా 30,000సేకరించారు. అత్యంత పేదరిక స్థితిలో ఉన్న ఈ కుటుంబానికి భరోసా కల్పిస్తూ విరాళాలను అందించామని పాఠశాల ప్రధానోపాధ్యాయులు మంగని శ్రీరామారావు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు వి. పార్వతీ పరమేశ్వర శాస్త్రి, సుసన్నారాణి, పి.వి. రవికుమార్, వి. అచ్చయ్య తదితరులు కుటుంబాన్ని దర్శించి ధైర్యాన్ని ఇచ్చారు. గతంలో ఇదే కుటుంబానికి కూటమి నాయకులు కూడా 35, వేల రూపాయలు విరాళం గా అందించడం జరిగింది. ఈ సందర్భంగా ఐ. పంగిడి విద్యాసంస్థల దాతృత్వం పట్ల పలువురు సంతోషం వ్యక్తం చేశారు.

## టీడిపి నాయకులకు పరామర్శ



విజేత దేవరపల్లి
దేవరపల్లి మండలం దేవరపల్లి గ్రామంలో టిడిపి నాయ కులు యాగంటి వెంకటేశ్వరరావు శ్రీనివాస్ సాయి బాబు వారి తల్లి యాగంటి నారాయణమ్మ ఇటీవల కాలంలో స్వర్గస్తులైనారు వారి ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ఆవిడ ఆత్మకు శాంతి కలగాలని కోరుకొనడం జరిగినది ఈ కార్యక్రమంలో స్త్రీ శక్తి మహిళా సంఘం రాష్ట్ర నాయకురాలు మరియు హ్యూమన్ రైట్స్ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు షేక్ షఫీకా కుమారి మరియు మహిళా సంఘం నాయకులు నూలు కుమారి పీట్ల మరియమ్మ ఉప్పనపల్లి మేరీ కుమారి కృష్ణవేణి నాగమణి తదితర మహిళా సంఘం నాయకులు ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగినది

## జోగి రమేష్‌కు రఘురామ్ పరామర్శ

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
ఎన్టీఆర్ జిల్లా ఇబ్రహీంపట్నం లో మాజీ మంత్రి జోగి రమేష్ ను తాడేపల్లిగూడెం నియోజకవర్గ వైఎస్సార్ సీపీ ఇంచార్జి వడ్డి రఘురామ్ నాయుడు వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసారు. ఇటీవల జోగి రమేష్ ఇంటిపై పలువురు దుండగులు దాడి చేయడం విదితమే. ఈ సందర్భంగా జోగి రమేష్ ను ఆయన పరామర్శించారు. వారికి సంఘీభావంగా రఘురామ్ నాయుడు ఆధ్వర్యంలో తాడేపల్లిగూడెం నుండి 15 కార్లలో పెద్ద ఎత్తున వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు జోగి నివాసానికి వెళ్లి సంఘీభావం తెలిపారు. దాడి సంఘటన ఎలా జరిగింది అని వివరాలు అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కొప్పులవెలమ కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ గొర్రెల శ్రీనివాస్, పెంటపాడు మండల వైసీపీ అధ్యక్షుడు కైకాల శ్రీనివాస్, ఎంపీటీసీలు మార్లపూడి సుబ్బారావు, వెంకన్న, వైసీపీ నాయకులు మాకరాజు సతీష్, వింజమూరి శ్రీనివాస్, కాకర్ల శ్రీనివాస్, కలిశెట్టి తాతారావు, కునుకు పుల్లయ్య, మానుకొండ వెంకటేశ్వరరావు, మారిశెట్టి మురళి, నాగభూషణం, అర్జున్ రావు, వెంకటేశ్వరరావు, దత్తసాయి పాల్గొన్నారు.





## కార్మికులకులను నాశనం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

### -కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కెవిపిఎస్) ఎమ్మిగనూరు డివిజన్

విజేత ఎమ్మిగనూరు:
1 కేంద్ర ప్రభుత్వం కార్మికులకు
4 వ్యతిరేక చట్టాలకు వ్యతిరేకంగా
2 దళితులపై జరుగుతున్న దాడులకు వ్యతిరేకంగా
3 గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పునరుద్ధరించాలని,
4 మోడీ తెచ్చిన 2025 చట్టాన్ని రద్దు చేయాలని
5 కనీస వేతనం 32000
ఇవ్వాలని ఈరోజు కార్మిక సంఘాల ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మెకు కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం కెవిపిఎస్ సంపూర్ణ మద్దతు తెలియజేస్తూ సమ్మెలో పాల్గొనడం జరిగింది. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ నాయకులు కలుగొట్ల రాజా రమేష్ , సుమాల ఆంటోని, ఎస్ తిమ్మన్న, సుమాల రాజు , గుడికల్ ఆనందు, సోగనూర్ రాముడు, ఎర్రకోట అరుణ్, దినకర్, కిరణ్, కలగొట్ల రంగన్న తదితరులు పాల్గొన్నారు

## కురువంజమ్మ అవ్వ దేవాలయానికి 25వేల రూపాయలు విరాళం అందజేసిన వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్యనిర్వహాక కమిటీ సభ్యులు వై సీతారామరెడ్డి

విజేత మంత్రాలయం:
దేవాలయానికి విరాళ అంద చేసిన మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి సోదరుడైన తిరుమల తిరుపతి దేవస్థానం మాజి ట్రేస్ట్ బోర్డు సభ్యులు అయినా వై.సీతారామరెడ్డి. మండల కేంద్రమైన కౌతాళం లో శివప్ప నగర్ లో ఎరుకల కుల దైవమైన కోరువ అంజమ్మ దేవి దేవాలయానికి కౌతాళం మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ దేశాయి ప ప్రహ్లాద ఆచారి సహకారంతో మరియు తిరుమల తిరుపతి దేవస్థాన మాజీ ట్రస్ట్ బోర్డ్ సభ్యులు వై సీతారామ రెడ్డి. వెంటనే 25 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సర్పంచ్ పాల్దినకర్ వైస్ ఎంపీపీ బుజ్జి స్వామి ఉపసర్పంచ్ సక్రి తిక్కయ్య హై స్కూల్ మాజీ చైర్మన్ వడ్డే రామ మండల నాయకులకు సత్యప్ప స్వామి రాజనగర్ క్యాంప్ వెంకటరామరాజు వార్డ్ మెంబర్ రామకృష్ణ సమ్మద్ మరియు అభిమానులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు



## శ్రీ రాఘవేంద్ర స్వామి ని సందర్శించిన మూల బృందావనమునకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు తీర్చుకున్న వైయస్సార్సిపి రాష్ట్ర కార్యనిర్వాహక కమిటీ సభ్యులు వై సీతారామరెడ్డి

విజేత మంత్రాలయం:
కర్నూలు జిల్లా...... మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మూలబృందావనంకు ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్న పెద్దాయన టీటీడీ పాలకమండలి మాజీ సభ్యులు /వైఎస్సార్సీపీ రాష్ట్ర కార్య నిర్వాహక కమిటీ సభ్యులు వై. సీతారామిరెడ్డి . ఈయనతో పాటు రిటైర్డ్ తహసీల్దార్ వర్మ సార్, సర్పంచ్ తెల్లబండ్ల భీమయ్య తదితరులు ఉన్నారు



## మంత్రాలయం నియోజకవర్గ సమస్యలపై మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రాలయం ఎమ్మెల్యే వై బాలనాగిరెడ్డి

విజేత మంత్రాలయం: అధినేతను కలిసిన మంత్రాలయం ఎమ్మెల్యే వై బాల నాగ రెడ్డివైఎస్సార్సీపీ మాజీ ముఖ్యమంత్రి వైయస్. జగన్ మోహన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన మంత్రాలయం ఎమ్మెల్యే వై. బాలనాగిరెడ్డి కలిశారు. అనంతరం నియోజకవర్గంలోని సమస్యలను వివరించారు. అదే విధంగా అధికారంలోకి వచ్చిన వెంటనే కార్యకర్తలకు, నాయకులకు పెద్ద పీట వేసే విధంగా చూడాలని కోరారు.



## పేదలకు దుప్పట్లు పంపిణీ

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
తాడేపల్లిగూడెం ఉప ఖజానా అధికారి శ్రీ జయ దత్తేశ్వరరావు స్వప్న దంపతులు వార్షిక పెళ్లిరోజు పురస్కరించుకొని తణుకు బస్టాండ్, ఏలూరు బస్టాండ్ , రైల్వే వంతెన వద్ద నిద్రిస్తున్న పేద వారికి గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. పెళ్లిరోజు సందర్భంగా పేద యాచకులకు, దివ్యాంగులకు సేవా కార్యక్రమం నిర్వహించడం ఆనందాన్ని కలిగించిందని భవిష్యత్తులో పేదవారికి మరెన్నో సేవా కార్యక్రమాలు నిర్వహిస్తానని ఆయన చెప్పారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు నైనిక, సిద్విక్, కోడూరి నాగబాబు సత్య శ్రీజ పాల్గొన్నారు.



# వూరు చివర పెడితె తప్పు --వూరు ప్రారంభం లో పెడితె ఒప్పా

విజేత గోపాలపట్నం::వూరుకి చివర్లో పెడితే అప్పుడు తప్పయింది,అదె షాపు వూరికి ప్రారంభం లొ పెడితె అదెలా ఒప్పయిందొ మరి,ఇది అంతుచిక్కని ప్రశ్న,అపుడు ఇల్లకు పోయె రహదారిలొ ఎలాపెడతారని ఆప్రాంతవాసులు దర్నాకు దిగారు,ఆషాపు అక్కడ పెట్టకూడదు అంటూ అప్పటి ప్రతిపక్ష పార్టీ ఎమ్మెల్యే,ఇప్పటి అధికారపార్టి ఎమ్మెల్యే ఆ ప్రాంతవాసులకు మద్దతు పలికి ప్రారంభోత్సవానికి సిద్దం అయిన షాపుని ఆపించేసారు,అదేషాపుని అదె ఎమ్మెల్యే గారు అధికారపార్టీ ఎమ్మెల్యే అయిన తరువాత,అక్కడపెడితె తప్పు అన్న షాపుని వూరు కి ప్రారంభం లొ అదీ దేవుని గుడి కి ఎదురుగా ఇరవై అడుగుల దూరంలో పెట్టినా(రొడ్డు కి అవతల గుడి ఇవతల వైన్స్ షాప్)ఈ ప్రాంత ప్రజాప్రతినిధి పట్టించుకోలేదు,వూరికి ప్రారంభం లొ ఈ షాపు ఉండటంవల్ల ఈ రహదారి గుండా వచ్చె పోయే పాదచారులు,వాహన చోదకులు,పలు ఇబ్బందులు పడుతున్నారు,సాయంత్రం అయితె చాలు ఈ ప్రాంతం లొ ట్రాఫిక్ జాం తొ పలు ఇబ్బందులు పడాల్సి వస్తుంది,అలాగె ఎదురుగా గుడి ఉండటంతొ పలువురు గుడి కి ఎదురుగా వైన్ షాప్ ఏంట్రా బాబు అంటూ ఆశ్చర్యపోతున్నారు,ఈ వైన్ షాప్ కి ఎదురుగా గల రహదారి గుండా నె లొపల గల నివాస ప్రాంతాలకు వెళ్లే పాదచారులు, వాహనచోదకులు, మహిళలు, పిల్లలు, మందుబాబుల ఆగడాలకు బెంబేలెత్తి పోతున్నారు,ముందె ఇరుకు రోడ్డు ఆపై ట్రాఫిక్ జాం దీంతొ కొత్త పాలెం గుండా పోయే వాహనచోదకులు, పాదచారులు మహిళలు చాలా అవస్తలు పడాల్సి వస్తుందని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, వూరు కి చివరలొ పెడితే తప్పయింది వూరు కి ప్రారంభం లొ పెడితె ఎలా ఒప్పు అయిందని ఈ ప్రాంతవాసులు ప్రశ్నిస్తున్నారు, ప్రతిపక్షం లొ ఉన్నప్పుడు తప్పా అధికారపక్షం లొ ఉన్నపుడు ఒప్పా అంటూ ఆశ్చర్యపోతున్నారు,ఈ ప్రాంత కార్పోరేటర్ నివాసం కు కూత వేటు దూరంలో ఉన్న షాపు దగ్గర ఏం జరిగినా ఆయనకు తెలుసొ తెలియదొ గాని ఆయన వార్డు ప్రజలు,ఆయనను గెలిపించిన ప్రజలు పలు ఇబ్బందులు పడుతున్నారు, ఇప్పటికైనా ఈ వైన్ షాప్ ను అక్కడినుండి తరలించి వూరు కి చివరన ఏర్పాటు చేయాలని,లేదంటే వచ్చె కార్పోరేటర్ అలాగె




అసెంబ్లీ ఎలక్షన్స్ పై తీవ్ర ప్రభావం చూపె అవకాశం ఉందని,ఈ ప్రాంత ఓటర్లు కూడా ఎన్నికల సమయంలో ఈ ప్రాంత నాయకులకు ప్రతికూలంగా నిర్ణయం తీసుకున్నా ఆశ్చర్యపోనక్కర్లేదు, పలువురు అభిప్రాయపడుతున్నారు,అలాగె గుడి ఎక్కడ ఉన్నా గుడె, ప్రభుత్వ ఆధీనంలో ఉన్నా ప్రయివేటు వ్యక్తుల ఆధినంలొ ఉన్నా గుడి గుడేనని ఏగుడి లో నైనా అదె దేవుడు ఉంటాడని,అలాంటపుడు ప్రభుత్వ నిబంధనలు వర్తించవా అంటూ స్థానికులు ప్రశ్నిస్తున్నారు,ఇక నైనా స్థానిక ప్రజాప్రతినిధి ఈ వైన్ షాప్ ను తరలించి తన ప్రజలకు తగు న్యాయం చేయాలని పలువురు కోరుతున్నారు

# కార్మికులకు ఇబ్బంది కలిగించే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలి

### -ఎస్ఎఫ్ఐ. జిల్లా కార్యదర్శి రంగన్న. సిఐటియు నాయకులు జయరాజ్. ఏఐటిసి. భాస్కర్ యాదవ్ డిమాండ్

విజేత మంత్రాలయం:
దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో భాగంగా మంత్రాలయం నియోజకవర్గ కేంద్రంలో సిఐటియు ఆధ్వర్యంలో సమ్మె కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది మొదటగా జడ్పీహెచ్ఎస్ స్కూల్ నుండి రాఘవేంద్ర సర్కిల్ మీదుగా అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ చేయడం జరిగింది అంబేద్కర్ సర్కిల్ నందు మానవహారం ఏర్పడి కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న నాలుగు లేబర్ కోడ్లను తక్షణమే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ నినాదాలు చేయడం జరిగింది ఈ సమ్మెను ఉద్దేశించి ఏఐటిసి నాయకులు భాస్కర్ యాదవ్ ఎస్ఎఫ్ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం రంగన్న సిఐటియు నాయకులు జయరాజు మాట్లాడడం జరిగింది కార్మిక వర్గం త్యాగాలు చేసి పోరాడు సాధించుకున్న 29 కార్మిక చట్టాలను కేంద్ర బిజెపి ప్రభుత్వం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్లను తీసుకురావడం అనేది సిగ్గుచేటుగా ఉందని వారు ప్రభుత్వాన్ని విమర్శించారు ఇప్పటికే కార్మికులు చాలీచాలని జీతాలతో పని చేస్తున్నప్పటికీ ప్రభుత్వాలు పట్టించుకోని పరిస్థితి లేదని వారు అన్నారు కార్మికులకు కనీస వేతనం 26,000 ఇవ్వాలని పిఎఫ్ ఎస్ఐ భీమా సౌకర్యాలు కల్పించాలని అట్లాగే వి బి జి చట్టాన్ని రద్దుచేసి మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకాన్ని కొనసాగించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని కార్మికులకు ఇబ్బంది కలిగించే నాలుగు లేబర్ కోడ్లను కేంద్ర ప్రభుత్వం తక్షణమే వెనక్కి తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు లేని పక్షంలో దేశవ్యాప్తంగా మరో ఉద్యమానికి పూనుకుంటామని వారు ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిఐటియు నాయకులు టి ప్రాణేష్ టి



లక్ష్మన్న రైతు సంఘం నాయకులు ఎస్ వీరేష్ కెవిపిఎస్ నాయకులు జి అంజి దేవాపుత్ర అంగన్వాడి కార్యకర్తలు ప్రమీల సిఐటియు మండల కార్యదర్శి టి భీమేశ్వరి అధ్యక్షులు విశాలాక్షి ఆశా వర్కర్లు సి సలోమి ఈరమ్మ సుజాత పుష్ప తదితరులు పాల్గొన్నారు

# ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలి.

### దేశవ్యాప్త సమ్మె విజయవంతం..-ఏటిగట్టు వద్ద కార్మికులు మానవహారం...

విజేత పోలవరం,
కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజా వ్యతిరేక విధానాలు విడనాడాలని కార్మికుల ప్రజా సంఘాలు విమర్శలు చేశారు.దేశ వ్యాప్తసార్వత్రిక సమ్మెలో భాగంగా గురువారం మండల కేంద్రంలో సీఐటీయూ, ఆదివాసీ గిరిజన సంఘం, ఏజెన్సీ గిరిజన సంఘం,రైతుకూలీ సంఘం(ఎ ఐ కె ఎం ఎస్), ఆశా వర్కర్లు, వి.ఓ.ఏ సంఘాల సంయుక్తంగా పోలవరం కేంద్రంలోని గంగభవాని థియేటర్ వద్ద భారీ సభ నిర్వహించారు. సభకు సీఐటీయూ మండల కార్యదర్శి పి ఎల్ ఎస్ కుమారి అధ్యక్షత వహించారు. అనంతరం జరిగిన సభలో ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా సహాయకార్యదర్శి కారం భాస్కర్, రైతుకూలీ సంఘం(ఎ ఐ కె ఎం ఎస్) రాష్ట్ర నాయకులు పోరెండ్ల శ్రీనివాస్,ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి కుంజం రామారావు లు మాట్లాడుతూ కార్మికులు, రైతులు, గిరిజనులు మరియు గ్రామీణ పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు.చట్టాలను రద్దుచేసి కార్మికులహక్కులు హరించే లేబర్ కోడ్ లను రద్దు చేయాలనీ డిమాండ్ చేశారు. కార్మికులకు పని భారంగా యాప్ లు ఉన్నాయని రాజకీయ వేధింపులు ఆపాలని డిమాండ్ చేశారు. శ్రమకు తగిన వేతనం ఇవ్వాలని ఉద్యోగ భద్రత కల్పించాలని అన్నారు.కేంద్రంలో మోడీ ప్రభుత్వం కార్మికుల హక్కులను కాలరాస్తూ కార్పొరేట్ లకు ఊడిగం చేస్తుందని విమర్శలు చేశారు.రైతులకు పండించిన పంటలకు గిట్టుబాటు ధర హామీ ఇవ్వడంలో కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు విఫలం అయ్యాయని అన్నారు. రైతే దేశానికీ వెన్నుముక్క అన్న పాలకులు రైతులకు భారాలు మోపుతూ నడ్డి విరుస్తున్నారని అన్నారు. పేదలందరికి అన్నం పెట్టిన మహాత్మా జాతీయ గ్రామీణ ఉపాధి హామీచట్టంను దెబ్బతిసి వి బి గ్రాంజీ స్కీమ్ ను ఎన్ డి ఏ కూటమి అమలు చేస్తుందని అన్నారు. కేంద్రం 60శాతం రాష్ట్రం 40శాతం నిధులు ఇవ్వాలని ఉందని ప్రతీ నెల అప్పులు, సబ్సిడీ లతో కాలంవెల్లదిస్తున్న ఆంధ్ర రాష్ట్ర ప్రభుత్వం అయోమయంలో ఉందని ఎద్దేవా చేశారు.అనంతరం ఏటిగట్టు సెంటర్ వరకు ప్రదర్శన ర్యాలీ, మానవహారం చేశారు.ఈ



కార్యక్రమంలో ఏజెన్సీ గిరిజన సంఘం జిల్లా నాయకులు సవలం రాంబాబు, పి ఓ డబ్ల్యూ జిల్లా కార్యదర్శి కుర్సం లత,ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు మడివి చలపతిరావు, నాయకులు సముద్రాల సాయి కృష్ణ,ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా నాయకులు బొరాగం భూచంద్రరావు,తామ బాలరాజు,జి పాండవులు, టీ శాంతి, టీ బాలరాజు, ఆశ వర్కర్స్ యూనియన్ నాయకులు సి హెచ్ కుసుమ కుమారి, వి ఓ ఎ నాయకులు పార్వతి, తామ బాలకృష్ణ, దర్మల లక్ష్మి, కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఏలేశ్వరంలో సమ్మె విజయవంతం




విజేత, ప్రత్తిపాడు ప్రతినిధి : కార్మిక హక్కుల పరిష్కారానికి గురువారం దేశవ్యాప్త సమ్మె విజయవంతమైంది. సమ్మెలో భాగంగా సిఐటియు అనుబంధ అంగన్వాడి,ఆశ, వి ఏ ఓ,ఉపాధి కూలీలు,డ్వాక్రా యానిమేటర్లు, భవన నిర్మాణ,కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ కార్మిక సంఘాలు సభ్యులు 500 మంది పాల్గొన్నారు.సమ్మెలో భాగంగా ఏలేశ్వరంలో భారీ ర్యాలీ నిర్వహించి,బాలాజీ చౌక్ సెంటర్లో మానవహారం చేపట్టారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పాకలపాటి సోమరాజు,సిఐటియు నాయకులు కాకరపల్లి సునీత,పిల్ల రాంబాబు,గంగ భవాని, గుర్రం వీరబాబు,ఎన్ అమరావతి,రౌతు సత్యనారాయణ,మాసా రామారావు,జి రాజేశ్వరి,అడపా శివ,యుటిఎఫ్ నాయకులు మెతకాని రాంబాబు,జట్ల సోమరాజు,ఏఐసీసీటియు జిల్లా అధ్యక్షుడు ఏగుపాటి అర్జున్ రావు ఉన్నారు.

# చోరీ కేసులో ఒకరికి జైలు శిక్ష వెయ్యి రూపాయలు జరిమానా

అక్షర విజేత మెంటాడ:
దొంగతనం కేసులో గజపతినగరం జె ఎఫ్ సి ఎం కోర్టు గురువారం ఒకరికి ఆరునెలలు సాధారణ జైలు శిక్షతో పాటు వెయ్యి రూపాయల జరిమానా విధించినట్లు ఆంధ్ర ఎస్ ఐ సీతారాం తెలిపారు. 2023 వ సంవత్సరంలో మెంటాడ గ్రామానికి కు చెందిన నగర సన్యాసమ్మ ఇంట్లో జరిగిన దొంగతనం కేసులో నగర లక్ష్మణరావు ను నిందుతునిగా చేర్చారు.ఈ కేసులో అదే గ్రామానికి చెందిన నగర లక్ష్మణరావు కు శిక్ష విధిస్తూ కోర్టు మేజిస్ట్రేట్ విజయకుమార్ తీర్పు ఇచ్చినట్లు చెప్పారు. విచారణాధికారిగా ఎస్ ఐ పి.సిద్ధార్ద్ కుమార్ వ్యవహరించారని తెలిపారు.

# దేవరపల్లి మండల హాట్‌స్పాట్ గ్రామాల్లో వెట్టి విమోచనపై విస్తృత ప్రచారం




విజేత దేవరపల్లి;
జిల్లా కన్వీనర్ విజయనిర్మల ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు దేవరపల్లివెట్టి విమోచన చట్టం స్వర్ణోత్సవాన్ని పురస్కరించుకుని దేవరపల్లి మండలంలోని హాట్‌స్పాట్ గ్రామాల్లో వెట్టి చాకిరి నిర్మూలనపై విస్తృత అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. వెట్టి విమోచన కోయిలేషన్ జిల్లా కన్వీనర్ శ్రీమతి విజయనిర్మల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.మండల పరిధిలోని ఇటుక బట్టీలు, ఫ్యాక్టరీలు, చిన్న పరిశ్రమలు, ఆటో స్టాండ్లు మరియు కార్మికులు అధికంగా పనిచేసే ప్రాంతాల్లో ప్రత్యక్ష ప్రచారంతో పాటు ఆటోలో ఆడియో ప్రకటనల ద్వారా చట్టంపై విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. గ్రామ గ్రామాల్లో ఆటో ద్వారా మైక్ సౌకర్యంతో వెట్టి చాకిరి నేరమని, అప్పుల పేరుతో బలవంతపు శ్రమకు గురిచేయడం చట్టవిరుద్ధమని ప్రజలకు తెలియజేశారు.ఈ సందర్భంగా విజయనిర్మల మాట్లాడుతూ, వలస కార్మికులు మరియు అట్టడుగు వర్గాల ప్రజలు వెట్టి చాకిరికి గురయ్యే అవకాశాలు ఎక్కువగా ఉన్నందున వారిలో చట్టంపై అవగాహన పెంపొందించడం అత్యవసరమని తెలిపారు. పోస్టర్లు, పాంప్లెట్లు పంపిణీ చేస్తూ కార్మికులతో ప్రత్యక్షంగా మాట్లాడి చైతన్యం కల్పించారు.మండలంలో వెట్టి చాకిరి పూర్తిగా నిర్మూలించేందుకు ప్రభుత్వ యంత్రాంగం, కార్మిక శాఖ మరియు స్వచ్ఛంద సంస్థలు సమన్వయంతో పనిచేస్తున్నట్లు నిర్వాహ కులు పేర్కొన్నారు. ఈ ప్రచారాన్ని మరింత విస్తృతం చేయనున్నట్లు తెలిపారు

# అసెంబ్లీలో ఆదివాసీ గిరిజనుల సమస్యలను సభా దృష్టికి తీసుకువచ్చిన చిర్రి బాలరాజు

విజేత పోలవరం
ఏపీ అసెంబ్లీ సమావేశాల్లో పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు ప్రసంగంఏపీ అసెంబ్లీ సమావేశాల రెండవ రోజు క్వశ్చన్ అవర్ సందర్భంగా పోలవరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడారు. ఏజెన్సీ ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీ గిరిజనుల సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఏజెన్సీ ప్రాంత గిరిజనుల భాష, సంస్కృతి, సాంప్రదాయాలు ప్రత్యేకమైనవని, వారి జీవన విధానం మిగతా ప్రాంతాలతో పోలిస్తే భిన్నంగా ఉంటుందని తెలిపారు. ఈ ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ఆ నాటి ముఖ్యమంత్రి నందమూరి తారక రామారావు గిరిజనుల పరిరక్షణ కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేశారని గుర్తు చేశారు.

రాష్ట్రంలోని ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి జిల్లాల్లో అధిక సంఖ్యలో ఆదివాసీ గిరిజనులు నివసిస్తున్నారని పేర్కొన్నారు. ఈ ప్రాంతాలు ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడినవని, గిరిజనులు విద్య, వైద్యం, ఉపాధి రంగాల్లో అనేక సమస్యలు ఎదుర్కొంటున్నారని అన్నారు.

ఈ నేపథ్యంలో గిరిజనుల హక్కులను రక్షించేందుకు మరియు వారి అభివృద్ధికి తోడ్పడే విధంగా జీవో నెంబర్ 3ను పునరుద్ధరించాలని ప్రభుత్వాన్ని ఆయన సభలో విజ్ఞప్తి చేశారు. జీవో 3 అమలులోకి వస్తే గిరిజనుల ఉపాధి, విద్యా అవకాశాలు మెరుగుపడతాయని, వారి సామాజిక భద్రత బలోపేతం అవుతుందని తెలిపారు.

ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాలని, గిరిజనుల సంక్షేమం రాష్ట్ర ప్రభుత్వానికి ప్రాధాన్య అంశంగా ఉండాలని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు స్పష్టం చేశారు



# జీలుగుమిల్లి కదం తొక్కిన కార్మిక సంఘాలు

విజేత జీలుగుమిల్లి
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి లో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జీలుగుమిల్లి మండలంలోని కార్మిక సంఘాలన్నీయు సమ్మెలో పాల్గొని తాసిల్దార్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు పని గంటలు ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు మార్చారు ఓవర్ టైం కి అదనపు జీతం చెల్లించకుండా చేశారు ఇప్పటివరకు ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం ఏడుగురు కార్మికులు ఉంటే చాలు లేబర్ కోడ్స్ ప్రకారం కనీసం వందమంది లేదా 10% మంది కార్మికులు ఉండాలని మార్చారు ఇప్పటివరకు ఈఎస్ఐ వర్తించాలంటే పదిమంది ఒక యజమాని కింద పనిచేస్తూ ఉండాలి లేబర్ కోర్సు ప్రకారం 20 మందికి మార్పు ఒక కాంట్రాక్టర్ కింద ఇప్పటివరకు 20 మంది కార్మికులు పనిచేస్తే ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ కనీస వేతనాలతో సహా అన్ని హక్కులు వర్తిస్తాయి దానిని ఇప్పుడు 50 మంది గా మార్పు భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికులకు ఏ చట్టాలు వర్తించవు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి మెనూ చార్జీలు పెంచాలని పెరిగిన ధరలు కనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి యాక్సిడెంట్ గా చనిపోయిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని 60 సంవత్సరాల దాటిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మిడ్ డే మిల్ వర్కర్స్ కి అంగన్వాడీ సెంటర్లకు గ్యాస్ ఉచితంగా అందించాలని తదితర డిమాండ్లతో అందరూ సమ్మెలో పాల్గొన్నారు ఈ కార్యక్రమములో అంగనవాడీలు సిఐటియు అధ్యక్షురాలు ఊర్ల నాగమణి తెల్లం వేస్తారు పూర్ణావతి ఆశ వర్కర్స్ రమణ ప్రశాంతి చిన్నదుర్గం వివో ఏ లు రమణ నరసింహారావు మంగతాయారు మిడ్ డే మిల్ వర్కర్లు మురళి శ్రీ మంగ అనసూయ సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు రైతు సంఘం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య సుంకవల్లి శేషగిరి కోటపాటి రమేష్ నేలటూరి అప్పారావు నేలటూరి నిర్మల ఎంఎల్ పార్టీ నాయకులు భూషణం కటకం నాగేశ్వరరావు సిపిఐ నాయకులు శ్రీ ను ను వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కారం దుర్గ తదితరులు పాల్గొన్నారుజీలుగుమిల్లి కదం తొక్కిన కార్మిక సంఘాలు లేబర్ కోడ్స్ రద్దు చేయాలని దేశవ్యాప్త సమ్మెలో భాగంగా జీలుగుమిల్లి మండలంలోని కార్మిక సంఘాలన్నీయు సమ్మెలో పాల్గొని తాసిల్దార్ ఆఫీస్ దగ్గర ధర్నా నిర్వహించారు పని గంటలు ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు మార్చారు ఓవర్ టైం కి అదనపు జీతం చెల్లించకుండా చేశారు ఇప్పటివరకు ట్రేడ్ యూనియన్ రిజిస్ట్రేషన్ చేయాలంటే కనీసం ఏడుగురు కార్మికులు ఉంటే చాలు లేబర్ కోడ్స్ ప్రకారం కనీసం వందమంది లేదా 10% మంది కార్మికులు ఉండాలని మార్చారు ఇప్పటివరకు ఈఎస్ఐ వర్తించాలంటే పదిమంది ఒక యజమాని కింద పనిచేస్తూ ఉండాలి లేబర్ కోర్సు ప్రకారం 20 మందికి మార్పు ఒక కాంట్రాక్టర్ కింద ఇప్పటివరకు 20 మంది కార్మికులు పనిచేస్తే ఈఎస్ఐ పిఎఫ్ బోనస్ కనీస వేతనాలతో సహా అన్ని హక్కులు వర్తిస్తాయి దానిని ఇప్పుడు 50 మంది గా మార్పు భవిష్యత్తులో కాంట్రాక్ట్ కార్మికులకు ఏ చట్టాలు వర్తించవు స్కీం వర్కర్లకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని డక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకానికి మెనూ చార్జీలు పెంచాలని పెరిగిన ధరలు కనుగుణంగా ఒక్కొక్క విద్యార్థికి 20 రూపాయలు ఇవ్వాలని భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు నుంచి యాక్సిడెంట్ గా చనిపోయిన కార్మికులకు ఐదు లక్షల రూపాయలు ఇవ్వాలని సహజ మరణానికి రెండు లక్షల రూపాయలు ఇవ్వాలని 60 సంవత్సరాల దాటిన కార్మికులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలని మిడ్ డే మిల్ వర్కర్స్ కి అంగన్వాడీ సెంటర్లకు గ్యాస్ ఉచితంగా అందించాలని తదితర డిమాండ్లతో అందరూ సమ్మెలో పాల్గొన్నారు ఈ కార్యక్రమములో అంగనవాడీలు సిఐటియు అధ్యక్షురాలు ఊర్ల నాగమణి తెల్లం వేస్తారు పూర్ణావతి ఆశ వర్కర్స్ రమణ ప్రశాంతి చిన్నదుర్గం వివో ఏ లు రమణ నరసింహారావు మంగతాయారు మిడ్ డే మిల్ వర్కర్లు మురళి శ్రీ మంగ అనసూయ సిఐటియు మండల కార్యదర్శి చిట్టి బొమ్మ కొండలరావు రైతు సంఘం మండల కార్యదర్శి సిరి బత్తుల సీతారామయ్య సుంకవల్లి శేషగిరి కోటపాటి రమేష్ నేలటూరి అప్పారావు నేలటూరి నిర్మల ఎంఎల్ పార్టీ నాయకులు భూషణం కటకం నాగేశ్వరరావు సిపిఐ నాయకులు శ్రీ ను ను వ్యవసాయ కార్మిక సంఘ నాయకులు కారం దుర్గ తదితరులు పాల్గొన్నారు

# భక్తులందరికీ ప్రశాంత మల్లన్న దర్శనం

**-భక్తుల రద్దీకి తగ్గట్లు సమగ్ర సదుపాయాలు**

**-ఫిబ్రవరి 13 నుండి16 తేదీల్లో టోల్‌గేట్ రుసుము మినహాయింపు**

**-24 గంటల ప్రయాణ రాకపోకలకు అనుమతి**

విజేత,శ్రీశైలం :
మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల సందర్భంగా రోజురోజుకూ పెరుగుతున్న భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని విస్తృత స్థాయిలో మౌలిక సదుపాయాలు కల్పించి, భక్తులు ప్రశాంతంగా స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకునేలా అన్ని చర్యలు చేపట్టినట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి తెలిపారు. గురువారం దేవస్థానం కమాండ్ కంట్రోల్ రూమ్‌లో జిల్లా ఎస్పీ సునీల్ షోరాణ్‌తో కలిసి ఆమె పాత్రికేయుల సమావేశం నిర్వహించారు.
ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, బ్రహ్మోత్సవాలు ప్రారంభమైన నాటి నుండి ఇప్పటివరకు 2,59,050 మంది భక్తులు స్వామి, అమ్మవార్ల దర్శనం చేసుకున్నారని తెలిపారు. నిన్న ఒక్కరోజే 69 వేల మంది భక్తులు దర్శనం చేసుకోగా, బుధవారం రాత్రి శివస్వాములు అధిక సంఖ్యలో దర్శనానికి హాజరయ్యారని చెప్పారు. నడకదారిన కైలాస మార్గం ద్వారా అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకున్నారని వివరించారు. రానున్న రెండు రోజుల్లో భక్తుల రద్దీ మరింత పెరిగే అవకాశం ఉన్నందున అదనపు ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. భక్తులకు కల్పిస్తున్న సదుపాయాలను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన సూచనలు జారీ చేస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు. పాతాళగంగ వద్ద పుణ్యస్నానాల కోసం వచ్చే భక్తులకు స్నాన ఘట్టాల వద్ద సమగ్ర సదుపాయాలు కల్పిస్తున్నామని తెలిపారు. ఇప్పటివరకు 75 వేల మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరించినట్లు వెల్లడించారు. దుస్తులు మార్చుకునే గదులు, పరిశుభ్రమైన మరుగుదొడ్లు, పారిశుధ్య చర్యలు, ట్రాఫిక్ నియంత్రణ, తాగునీటి సదుపాయాలు అందుబాటులో ఉంచినట్లు వివరించారు. రవాణా సౌకర్యాల విషయమై ప్రతి ఐదు నిమిషాలకు ఒకసారి నంద్యాల - శ్రీశైలం మార్గంలో బస్సులు నడుపుతున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున ఏపీఎస్ఆర్టీసీ తరఫున 1,800 బస్సులు, తెలంగాణ రాష్ట్రం నుండి 1,000 బస్సులు, ఇతర ప్రాంతాల నుండి మొత్తం 3,000 బస్సులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఈ బస్సుల కోసం ప్రత్యేక పార్కింగ్ ప్రదేశాలు గుర్తించి, పార్కింగ్ సమస్యలు తలెత్తకుండా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. ట్రాఫిక్ అంతరాయం లేకుండా పోలీసు, అటవీ శాఖ, దేవస్థానం మరియు జిల్లా యంత్రాంగం సమన్వయంతో పటిష్ట ప్రణాళిక అమలు చేస్తున్నట్లు చెప్పారు.
ఫిబ్రవరి 13, 14, 15, 16 తేదీల్లో టోల్ గేట్ల వద్ద రుసుము మినహాయింపు కల్పించినట్లు ప్రకటించారు. రాత్రివేళల్లో కూడా నిరంతర రవాణా సౌకర్యం అందుబాటులో ఉంటుందని తెలిపారు. జంతు సంరక్షణలో భాగంగా అటవీ ప్రాంతంలో వాహనదారులు గంటకు 30 కి.మీ. వేగ పరిమితిని పాటించాలని విజ్ఞప్తి చేశారు. రాత్రి ప్రయాణాల్లో భద్రతా దృష్ట్యా ఒకేసారి పది వాహనాలను కాన్వాయ్ రూపంలో అనుమతించే విధంగా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. నడకదారిలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ప్లాస్టిక్ నిషేధం నేపథ్యంలో రెండు, ఐదు లీటర్ల ప్లాస్టిక్ బాటిళ్లకు అనుమతి లేకపోవడంతో అటవీ శాఖ అనుమతి పొంది బుధవారం మధ్యాహ్నం నుండి అర్ధ లీటర్ నీటి బాటిళ్లను తీసుకురావడానికి



అనుమతి కల్పించినట్లు కలెక్టర్ తెలిపారు.
భక్తుల క్యూలైన్లలో తాగునీటి సదుపాయంతో పాటు చిన్నారులకు పాలు, బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. మహాశివరాత్రి రోజున సుమారు 1.50 లక్షల మంది భక్తులు విశ్రాంతి తీసుకునేలా అదనపు చలువ పందిళ్లు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు. గురువారం ఒక్కరోజే 71 వేల మంది భక్తులు ప్రశాంతంగా దర్శనం చేసుకున్నారని తెలిపారు. రాబోయే రోజుల్లో కూడా భక్తులు మరింత సౌకర్యవంతంగా, ప్రశాంతంగా దర్శనం చేసుకునేలా అన్ని ఏర్పాట్లు కొనసాగిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం చేపడుతున్న చర్యలకు, భద్రతా ఏర్పాట్లకు భక్తులు సహకరించాలని జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు.

# కార్మికుల హక్కులను కాలరాస్తే ఉద్యమం తప్పదు:సిపిఐ

విజేత,ప్యాపిలి:




కార్మికులను, ఉద్యోగులను కట్టుబానిసలుగా మార్చి వారి హక్కులను కాలరాస్తే ఉద్యమించక తప్పదని ఏపీ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు కే. రాధాకృష్ణ హెచ్చరించారు. సీపీఐ మండల కార్యదర్శి జె. మహేష్, ఏఐటీయూసీ నాయకుడు ఎన్.కె. రామమోహన్‌తో కలిసి స్థానిక పట్టణంలో నిర్వహించిన అఖిలభారత సమ్మెలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తులకు అనుకూలంగా వ్యవహరిస్తోందని విమర్శించారు. రాష్ట్రంలోని టిడిపి, జనసేన, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీలు పార్లమెంటులో లేబర్ కోడ్‌లకు అనుకూలంగా ఓటు వేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సిగ్గు లేకుండా లేబర్ కోడ్‌ల అమలుకు సిద్ధమవుతోందని ఆరోపించారు.పనిగంటలను ఎనిమిది గంటల నుంచి 12 గంటలకు పెంచే ప్రయత్నం చేస్తున్నారని, అదనపు పనికి తగిన ఓవర్‌టైమ్ వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం ఉపాధి హామీ పథకాన్ని బలహీనపరిచిందని, గ్రామీణ పేదలకు ఉన్న ఉపాధి భరోసా తగ్గిపోయిందని ఆగ్రహం వ్యక్తం చేశారు.అనువిద్యుత్ సంస్థల వల్ల ప్రాణాలు కోల్పోయిన బాధితులకు నష్టపరిహారం ఇవ్వకుండా చట్టాలలో మార్పులు చేయడం అన్యాయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి పికిలి వెంకటేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు లక్ష్మీదేవి, అంగన్‌వాడీ వర్కర్స్ యూనియన్ నాయకురాలు అరుణ, ఆశా వర్కర్లు సరోజ, పుష్పావతి, పద్మావతి, హమాలి యూనియన్ సభ్యులు శ్రీనివాసులు, గోవిందు, రామచంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

# సార్వత్రిక సమ్మెకు సంఘీభావం

విజేత, (తాడేపల్లిగూడెం) పశ్చిమగోదావరి జిల్లా బ్యూరో:
దేశవ్యాప్తంగా చేపట్టిన సార్వత్రిక సమ్మెకు తాడేపల్లిగూడెం ఆర్టీసీ కార్మికులు సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఆర్టీసీ ఎంప్లాయీస్ యూనియన్ ఆధ్వర్యంలో బస్ స్టేషన్ వద్ద గేటు మీటింగు నిర్వహించారు. కార్మిక వ్యతిరేక , నిరంకుశ , నియంతృత్వ విధానాలను నిరసిస్తూ కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నిర్వహించిన సమ్మెకు ఆర్టీసీ కార్మికులు సంఘీభావం తెలిపారు.
కేంద్రం ప్రవేశపెట్టిన నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని, కనీస పింఛను 10,000 రూపాయలు ఇవ్వాలని, ఆర్టీసీలో ప్రవేశ పెట్టబోయే ఎలక్ట్రికల్ బస్సులను, ప్రభుత్వ సహకారంతో ఆర్టీసీయే నడపాలని, స్త్రీ శక్తి పథకం అమలుతో ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని, 3000 కొత్త బస్సులను ఆర్టీసీ కొనుగోలు చేయాలని, ఆర్టీసీలో పదివేల ఉద్యోగ నియామకాలు చేపట్టాలని , చిన్న చిన్న తప్పిదాలకు, పెద్ద పనిష్మెంట్ లు ఇచ్చే విధానాన్ని మానుకోవా లంటూ కార్మికులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు.
కార్యక్రమములో ఎంప్లాయీస్ యూనియన్ డిపో సెక్రటరీ సి.హెచ్.వి. రమణ, టి.బుచ్చిబాబు, బి.ఎన్. రాజు, వై.డి.కే.వి.ప్రసాద్, షేక్ బాషా, శివ, ఏ .మనోహర్, కిరణ్, బిపి రాజు, పఠాన్ బాషా, పి.ఆర్. కుమార్, చంద్రరావు, రమేష్, రాజు, వెంకటరావు, రత్నం, సహా పెద్ద సంఖ్యలో ఎంప్లాయిస్ యూనియన్ ఉద్యోగులు పాల్గొన్నారు.
ఎన్జీవోల మద్దతు
కేంద్ర కార్మిక సంఘాలు , ఉద్యోగ సంఘాలు చేపట్టిన సార్వత్రిక సమ్మెకు తాలుకా ఎన్జీవో అసోసియేషన్ మద్దతు ప్రకటించింది. సమ్మెకు సంఘీభావం తెలుపుతూ గురువారం తాసిల్దార్ కార్యాలయం వద్ద భోజన విరామ సమయంలో అసోసియేషన్ సభ్యులు ప్రదర్శన నిర్వహించారు. పే కమీషన్, పీఆర్సీ ప్రకటించాలని, కనీసవేతనం, కనీస పింఛను పెంచాలని, ఎరియర్లు చెల్లించాలని వారు నినాదాలు చేశారు.అనంతరం స్థానిక ఆర్టీసీ డిపో వద్దకు చేరుకుని కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక నిర్వహించిన భారీ ర్యాలీలో పాల్గొన్నారు. జాతీయ సార్వత్రి క సమ్మె సందర్భంగా అఖిల భారత రాష్ట్ర ఉద్యోగ సంఘాల సమాఖ్య పిలుపు మేరకు రాష్ట్ర, జిల్లా కార్యవర్గాలు ఇచ్చిన కార్యాచరణలో భాగంగా కార్మికుల సమ్మెకు మద్దతు ఇచ్చామని ఏపీ ఎన్జీవో తాడేపల్లిగూడెం తాలూకా యూనిట్ అధ్యక్షుడు సి.హెచ్. దుర్గా ప్రసాద్ ప్రకటించారు. కార్యక్రమంలో తాలుకా అసోసియేషన్ కార్యదర్శి కే.ఎన్. సుబ్రహ్మణ్యం, జిల్లా ఉపాధ్యక్షురాలు డి. నాగదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.యజ్ఞ సంతోష్, కోశాధికారి కే. యోహాను , ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్. పాపారావు, వైస్ ప్రెసిడెంట్ ఆర్వీ బ్రహ్మం, జాయింట్ సెక్రటరీ జి.సురేష్ కుమార్ పాల్గొన్నారు



# క్రీడలలో ఉత్సాహంగా ఉన్న వారు చదువులో చక్కగా రాణిస్తారు.

**విజేత గన్నవరం క్రీడా ప్రతినిధి:**
**డి. వై.ఇ.ఓ కొండా రవి కుమార్**
క్రీడలలో ఉత్సాహంగా పాల్గొన్న వారు చదువు లో చక్కగా రాణించగలరని గుడివాడ ఉప విద్యా శాఖాధికారి కొండా రవికుమార్ అన్నారు కృష్ణా జిల్లా జూడో సంఘం ఆధ్వర్యంలో గురువారం నాడు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో ఏర్పాటు చేసిన జూడో శిక్షణా కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడారు. తల్లి దండ్రులు తమ పిల్లలను చదువుతో పాటు క్రీడలలో కూడా ప్రోత్సాహించాలన్నారు.పుడే వారు దేహదారుడ్యమ్ తో అనందంగా ఉంటారన్నారు అలాగే క్రీడలలో రాణించడం వలన స్పోర్ట్స్ కోటా లో సీట్లు, ఉద్యోగాలు సాధించి తక్కువ సమయంలోనే జీవితం లో ఉన్నతంగా జీవించే అవకాశం లభిస్తుందని అన్నారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పాఠశాల ఇంచార్జ్ ప్రధాన ఉపాధ్యాయురాలు ఉమాదేవి మాట్లాడుతూ జూడో క్రీడలో ఉత్తమ క్రీడాకారుల రూప కల్పనకు తమ పాఠశాలను శిక్షణ కేంద్రం గా ఎంచుకోవడం అందుకు కావాలసిన మ్యాట్లు, యూనిఫామ్ ను ఉచితంగా అందిస్తున్నందుకు జూడో సంఘం వారికి కృతజ్ఞతలు తెలిపారు. మాజీ ఇండియన్ జూడో అసోసియేషన్ కార్యదర్శి ప్రస్తుత కృష్ణా జిల్లా కార్యదర్శి నామిశెట్టి వెంకట్ మాట్లాడుతూ జూడో లో అంతర్జాతీయ క్రీడాకారులే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం ప్రాంతం నుండి ఉత్తమ జూడో క్రీడాకారులను జాతీయ స్థాయిలో తీర్చిదిద్దేందుకు గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల లో శిక్షణా కేంద్రం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. శిక్షణ కు నైపుణ్యం కలిగిన యువ శిక్షకుడిన నియమించినట్లు వెంకట్ తెలిపారు. బొండాడ గ్రూప్స్ అధినేత బొండాడ రాఘవేంద్రరావు సహకారం తో జూడో క్రీడను మరింత అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. గన్నవరం వాకర్స్ అసోసియేషన్ అధ్యక్షులు కె వి ఆర్ కిషోర్ మాట్లాడుతూ గన్నవరం ప్రాంతంలో ప్రతిభ కలిగి ఆర్థిక పరిస్థితి కారణం గా క్రీడలలో పాల్గొనలేని క్రీడాకారులకు తానెప్పుడు అండ గా ఉంటానన్నారు. పాఠశాల వ్యాయామ విద్య సహాయకులు జిల్లా జూడో సంఘం సంయుక్త కార్యదర్శి ధనియాల యనాగరాజు మాట్లాడుతూ అందరి సహకారంతో ఉత్తమ క్రీడాకారులను జాతికి



అందించేందుకు పనిచేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యాక్రమంలో వ్యాయామ విద్య సహాయకులు షేక్ మీరా సాహెబ్, కె టాన్యా గిరి, జిల్లా జూడో సంఘం సంయుక్త కార్యదర్శి ఏ. వీరబాబు, సభ్యులు చైతన్య, ఖేలో ఇండియా శిక్షకులు యం.నాగ దుర్గ,యస్. చందు తదితరులు హాజరైనారు.జాతీయ జూడో క్రీడాకారులుప్రవల్లిక, కీర్తన, సతీష్, జశ్వంత్ చేసిన క్రీడా ప్రదర్శన అందరిని ఆకట్టుకుంది. కాగా తొలుత ఆంజనేయ స్వామి చిత్ర పటానికి వెంకట్, కిషోర్ పూల మాల వేసి శిక్షణ ప్రారంభించారు.

# ట్రిపుల్ ఐటీల్లో పూర్తిస్థాయి సౌకర్యాలు కల్పిస్తాం

.ప్రస్తుతం రాష్ట్రంలో పనిచేస్తున్న నాలుగు క్యాంపస్‌లకు అవసరమైన నిధుల వివరాలను మంత్రి సభకు తెలియజేశారు. నూజివీడు క్యాంపస్‌లో పనులు పూర్తి చేయడానికి రూ.60 కోట్లు, అరకు వ్యాలీలో నిర్మాణాలకు రూ.40 కోట్లు అవసరమని అంచనా వేశామన్నారు. అదేవిధంగా, ఒంగోలు క్యాంపస్‌కు రెండు దశల్లో కలిపి రూ.600 కోట్లు, శ్రీకాకుళం క్యాంపస్ పనులు పూర్తి చేయడానికి రూ.300 కోట్ల వరకు నిధులు అవసరమవుతాయని ఆయన పేర్కొన్నారు.ప్రస్తుతం శాశ్వత భవనాలు లేకపోవడంతో విద్యార్థులు చదువు మధ్యలో తాత్కాలిక అకాడమీల కోసం వేర్వేరు జిల్లాలకు వెళ్లాల్సి వస్తోందని మంత్రి ఆవేదన వ్యక్తం చేశారు. ఏ జిల్లాలో ట్రిపుల్ ఐటీ చదివే విద్యార్థులు అక్కడే తమ కోర్సును పూర్తి చేయాలన్నదే తమ ప్రభుత్వ ఆలోచన అని లోకేశ్ స్పష్టం చేశారు. కేంద్రం నుంచి నిధులు తెచ్చి, శాశ్వత సౌకర్యాలను ఏర్పాటు చేసి, విద్యార్థులు చేరిన క్యాంపస్‌లోనే చదువు పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఇదే సమయంలో, పుట్టపర్తిలో కొత్త ట్రిపుల్ ఐటీ ఏర్పాటు చేసే అవకాశంపై ఎమ్మెల్యే పల్లె సింధూరా రెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి లోకేశ్ సమాధానమిచ్చారు. ఈ ప్రతిపాదనపై ముఖ్యమంత్రి చంద్రబాబుతో చర్చించి, తగిన పరిశీలన అనంతరం తుది నిర్ణయం తీసుకుంటామని ఆయన సభకు హామీ ఇచ్చారు.